# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 21 సెప్టెంబర్ 2023


వినాయక నిమజ్జనంలో అపశృతి

## యువకుడు మృతి

**కాశినాయన, సెప్టెంబర్ 20ప్రభాతవార్త:**



కాశినాయన మండలం వరికుంట్ల గ్రామంలో వినాయక నిమజ్జనంలో విషాదం చోటు చేసుకుంది. వరికుంట చెరువులో బుధవారం నిమజ్జనం చేసేం దుకు వెళ్లి పామెడి సునీల్ అనే యువ కుడు చెరువులో పడి ఎక్కువ సేపు ఈదలేక గల్లంతై మృతి చెందాడు. యువకుని ఆచూకీ కోసం చెరువులో గాలింపు చర్యలు చేపట్టిన తరువాత యువకుడు మృతి చెందిన ఆచూకీ తెలిసింది.

## ప్రమాదంలో గాయపడ్డ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు

**గాలివీడు, సెప్టెంబర్ 20(ప్రభాతవార్త):**



విజయలక్ష్మీ అనే ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదానికి గురికావడం తో తీవ్ర గాయాలైనట్లు తోటి ఉపా ధ్యాయులు తెలిపారు. వారి కథనం మేరకు.. మండల కేంద్రం లోని స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ బయాలజి టీచర్‌గా విధులు నిర్వ హిస్తున్న శివలక్ష్మీ ఎస్ఎస్ఏలో శిక్షణ కొరకు విజయవాడకు వెళ్తూ మార్గమధ్యలో వినుకొండ వద్ద తాను ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదానికి గురికావడంతో గాయాలైనట్లు తెలిపారు. వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నట్లుగా సమాచారం. విషయం తెలుసుకున్న జిల్లా ఉపాధ్యాయ సంఘ నాయకులు ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే మేడా, జిల్లా పరిషత్ చైర్మెన్ ఆకేపాటి



**వీరబల్లి, సెప్టెంబర్20,ప్రభాత వార్త:**

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాజంపేట శాసన సభ్యుడు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్మెన్ ఆకేపాటి అమర్ నాధ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని గడికోట పంచాయతీ గ్రామ సచివాలయం, హేల్త్ క్లీనిక్‌లనులను వారు ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మెదటగా గ్రామ సచివాలయాన్ని మండల ఎంపీపీ గాలివీటి. రాజేం ద్రనాధరెడ్డి, జెడ్ ప్టీసీ శివరాంగౌడ్, వైసిపి నాయకుడు గాలివీటి వీరనాగిరెడ్డి, గ్రామ నాయకులతో కలసి ప్రారంభించారు. అనంతరం హెల్త్ క్లీనిక్‌ను ప్రారంభించారు. అనంతరం పెద్దరెడ్డివారిపల్లెలో ఉన్న వైసిని నాయకుడు రాజీవ్‌రెడ్డి స్వగృహంలో ఆయనను కలిశారు ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు ఆయనను తమ గ్రామానికి త్రాగు నీరు,సిసి రోడ్డు కావాలని అడిగారు. వెంటనే స్పందించిన ఆయన అక్కడున్న అధికారులను పిలిచి ఆ పనులు తొందరగా కావాలని ఆదేశించారు. అనంతరం వారు అందించిన తేనీటి విందులో ఆయన పాల్గొన్నారు. వెల్పుల మిట్టలోని హరిజనవాడ గ్రామంలో గడప గడప కార్యాక్రమా నికి శ్రీకారం చుట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుండి రావసిన, అందవలసిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అరా తీశారు. అందుకు ఆ గ్రామంలోని మహిళలు తమకు భూమి సమస్యలు ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. అందుకు ఆయన స్పందించి అక్కడ ఉన్న తాహశీల్దారును వారి సమస్య పరిష్కరించవలసినదిగా ఆదేశించారు. అనంతరం అదే గ్రామంలో ఉన్న వైసిపి కార్యకర్త వేల్పుల రాములు అనారోగ్యంతో బాధపడుతుంటే వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆరోగ్య రక్ష కార్యక్రమమంలో ఆయనకు వందశాతం బాగు చేసి వారికి అండగా ఉంటానని తెలిపారు. అనంతరం అక్కడ ఉన్న ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన విద్యార్థులతో అమ్మవడి గురి ంచి, మద్యాహ్న భోజనం గురించి ఆరా తీశారు. అక్కడ ఉన్న ఉపాద్యాయుణ్ణి ప్లిలలకు బాగా చదువు చెప్పాలని తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హత ఉండి ఇంకా పథకాలు ఏమైనా రాకుంటే తమ దృష్టికి తేవాలన్నారు. ప్రజల సంతోషమే జగనన్న లక్ష్యం అని తెలిపారు. ప్రజల కోసమే తాము పని చేస్తున్నామని తెలిపారు. ప్రజల కష్టసుఖాలు పాలు పంచుకోవాలని తెలిపారు. పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని వాటిని సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇంకా ప్రభుత్వ పథకాలకు నోచుకోని వారిని గుర్తించి వారికి ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్యం విషయంలో జగనన్న ముందడుగు వేస్తూ ప్రతి పేదవాడికి కార్పోరేట్ వైద్యం వారి ముంగిటికే తెచ్చారన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రాన్ని కార్పోరేట్ వైద్యం తో సమానంగా చేశారన్నారు. చదువు విషయానికి వస్తే ప్రతి పేదవాడు ఆంగ్ల మాద్యమంలో చదవాలని నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ సాఠశాలలు తయారు చేశామన్నారు. ఆంగ్ల మాద్యమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. జగనన్న ప్రజలకు చేస్తున్న మేలులు ఇంకా కొనసాగాలంటే మరలా ఒకసారి జగనన్నకు అవకాశం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమమంలో ఎంపీపీ గాలివీటి. రాజేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ శివరాం గౌడ్, వైసిపి నాయకుడు గాలివీటి వీరనాగి రెడ్డి, ఎంపీడీఓ మల్లీశ్వరి, తాసిల్దార్ మహేశ్వర్‌రెడ్డి, ఈపీఓఆర్‌డి రామ చంద్రారెడ్డి, పంచాయితీ కార్యదర్శి చంద్రుడు, సచివాలయ సిబ్బంది, వైసిపినాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం : కలెక్టర్



**కడప సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని,వీటిని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ వి విజయరామరాజు హెచ్చరించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని వీసీ హాలులో ఐసీడీస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల వ్యవస్థ నిర్మూలన పై.. జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....మన జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 సంవత్సరాలు దాటిన తరువాతే వివాహాలు జరిపించాలని, నిబంధనలకు విరుద్ధంగా వివాహాలు చేస్తే రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా విధిస్తామని, వారి తల్లి దండ్రులకు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బాల్య వివాహాలు చేయడం వలన కలిగే నష్టాలు గురించి వారికి అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహల కట్టడితో మాతా శిశు మరణాలు తగ్గించవచ్చని పేర్కొన్నారు. జిల్లాలోని సచివాలయ పరిధిలో మహిళా పోలీస్ సహకారంతో రిజిస్టర్ మెయిం టైన్ చేసి తప్పకుండా పెళ్లిళ్ల వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు.పెళ్లి తంతు జరిపించే పూజారులు, మతపెద్దలు, ఫోటో, వీడియో గ్రాఫర్‌లు, ఫంక్షన్ హాల్స్, మ్యారేజ్ బ్రోకర్స్, ప్రింటర్స్ ముందుగా వధు,వరుల వయస్సుతో ఆధార్ కార్డుతో సరిచూసుకొని పెళ్లిళ్ల జరిపించాలన్నారు.అలాగే మ్యారే జ్ సర్టిఫికెట్ ను జారీ చేసే సమయంలో వారి ఆధార్ కార్డుతో వయసు ను సరి చూసుకుని సర్టిఫికెట్‌ను జారీ చేయాలని సంబందిత అధికారులను ఆదే శించారు. ఒకవేళ బాల్య వివాహాలు జరిపిస్తే పైన పేర్కొన్న వారం దరిపై కేసులు నమోదు చేయాలని సంబంధింత అధికారులను ఆదేశించారు. సచివా లయ పరిధిలో ఉన్న వాలంటీర్ తన ఇళ్ల పరిధిలో పెళ్లిళ్ల సమాచారంపై అవగా హన కలిగి ఉండాలని, వారి పరిధిలో మైనర్లు పై పెళ్లిళ్లు జరిగితే , వాలెంటర్ల పై కూడా కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలల్లో గర్ల్ చైల్డ్ డ్రాప్ ఔట్స్ పైన ఖచ్చితమైన నిఘా ఉంచి, తిరిగి వాళ్ళని మళ్లీ స్కూల్లల్లో చేర్పించే వరకు బాధ్యత తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. స్కూల్స్ డ్రాప్ ఔట్స్‌లో బాల్య వివాహాలు జరిగితే హెడ్‌మాస్టర్, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడి కార్యకర్తల పై కేసులు నమోదు చేయాలని అన్నారు. ఫంక్షన్ హాల్స్, ఆలయాలు, చర్చిలు, షాది ఖానా ముందు బాల్యవివాహాల నిషే ధంపై హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. వివో మీటింగ్‌లలో బాల్య వివాహాల నిరోధంపై డిఆర్డిఏ, మెప్మా,పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ వారు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డిఎస్ఆర్‌తో పాటు బాల్యవివాహాలపై ఖచ్చితంగా రిజిస్టర్ మెయిం టైన్ చేయాలని పోలీస్ శాఖ వారిని ఆదేశించారు. బాల్య వివాహాలపై సమాచార పౌర సంబంధాల శాఖ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన ఆదేశించారు. ఆపదలో ఉన్న బాలల తక్షణ సహాయం కొరకు 181,1098,100,112 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేయ వచ్చునని తెలిపారు. బాల్య వివాహాలు,బాల్య అక్రమ రవాణా,బాలలపై అక్రమ వేదిం పులు, బడి బాటపడదాం, బాల్య వివాహాలకు ముగింపు పలుకు దాం పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్డీవోలు ధర్మచంద్రారెడ్డి, వెంక టేశం, శ్రీనివాసులు, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, డిసిపిఓ సుభాష్, మెప్మా పీడీ సురేష్ రెడ్డి, డిఆర్డిఏ పిడి ఆనంద్ నాయక్, జడ్పీ సీఈఓ సుధాకర్ రెడ్డి, ఐఅండ్ పీఆర్ ఏడి వేణుగోపాల్ రెడ్డి, పోలీస్ అధికారులు, దేవాదాయశాఖ ఏసి శంకర్ బాలాజీ, మున్సిపల్ కమిషనర్లు, సఖి సెంటర్ అధికారులు, పాల్గొన్నారు.

# స్కిల్ డెవలప్‌మెంట్ ఆధారాలు కోర్టుకు చూపించలేని సీఐడీ

### మరో తప్పుడు కేసులు తెరపైకి తెస్తున్న వైకాపా

### తెదేపా జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి



**పులివెందుల, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని, స్కిల్ డెవలప్‌మెంట్‌లో జరిగిన అక్రమాల ఆధారాలు చూపివ్వమని హైకోర్టు అడిగితే ఆధారాలు చూపించడానికి సమయం అడిగారంటే అక్రమాలు జరగలేదని అర్థమవుతోందని తెదేపా జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి అన్నారు. తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా పులివెందుల నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి బీటెక్ రవి ఆధ్వర్యంలో పులివెందులలోని తెదేపా కార్యాలయం వద్ద బుధవారం ఆరో రోజు నియోజకవర్గ సీనియర్ నాయకులు దాదాపు 30 మంది రిలే నిరాహార దీక్ష చేపట్టారు. చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా తెదేపా చేపట్టిన రిలే నిరాహార దీక్షకు జిల్లా తెదేపా అధ్యక్షుడు లింగారెడ్డి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ తాను జైలులో ఉన్నాడు కాబట్టి చంద్రబాబును కూడా అక్రమ అరెస్టు చేసి జైలులో పెట్టారన్నారు. స్కిల్‌డెవలప్‌మెంట్‌లో తప్పులు కోర్టుకు చూపించలేక మళ్లీ ఫైబర్‌నెట్‌లో తప్పుడు కేసులు బనాయించడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా చంద్రబాబు కడిగిన ముత్యంలా, న్యాయబద్దంగా బయటకు వస్తారన్నారు. పట్టణ తెదేపా మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకట రామిరెడ్డి, తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధిరెడ్డి, లింగాల మండల కన్వీనరు విశ్వనాథరెడ్డి, సింహాద్రిపురం మండల సీనియర్ నాయకులు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జ మైసూరారెడ్డి, వేంపల్లె మండల నాయకుడు ఏమిరెడ్డి, ఖాసిం, రవి, దేవి, లక్ష్మిదేవి పాల్గొన్నారు.

# రాక్షస పాలన చేస్తున్న రావణాసురుడు సీఎం జగన్

### మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి

**రాయచోటి, సెప్టెంబర్ ప్రభాత వార్త:**



రాష్ట్రంలో రాక్షస పాలన చేస్తూ చంద్రబాబును అరెస్టు చేయించి ముఖ్య మంత్రి జగన్ తన గోతిని తానే తొవ్వుకున్నారని రాయచోటి తెలుగు దేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టుసు నిరశిస్తూ రాయచోటి పట్టణం బోస్ నగర్ లోని టిడిపి కార్యాలయ ఆవరణంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి ఆద్వర్యంలో రిలేదీక్షలు నిర్వహించారు. ఈ నిరసన కార్య క్రమానికి మద్దతుగా పాల ఏకరి, మైనార్టీలు, యాదవులు, వడ్డెర, కురుబ, నాయి బ్రాహ్మణ, బెస్త, తొగట, కుమ్మర, వాల్మీకి,రజక సంఘాల మద్దతుగా నిరసన తెలిపి అన్ని బిసి కులాలు సాధికారత సమితి కమిటీలు రాష్ట్ర కమిటీలు సంఘీ బావం తెలిపారు. ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి ఆధారాలు లేకుండా తమ నాయకుడిని అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. అయితే ఒక రకంగా చంద్రబాబు అరెస్టు బాధించినా మరోవైపు దేశదేశాల్లో అభిమానులు చంద్రబాబుపై చూపిస్తున్న ప్రేమాభిమానాలు ఆనందాన్ని కలిగిస్తు న్నాయన్నారు. జగన్ కుమిలి, కుమిలి ఏడవక తప్పదని అన్నారు. జగన్ ప్రభు త్వానికి ప్రజా కోర్టులో శిక్ష తప్పదని తెలిపారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన విజనరీ గల నాయకుడిని అక్రమం అరెస్టు చేసి రాక్షస ఆనందం పొందుతున్న సైకోజగన్‌కు వ్యతిరేకంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాన్ టిడిపికి మద్దతు ఇవ్వడం శుభపరిణామం అని అన్నారు. జనసేన పొత్తుతో టిడిపి రానున్న ఎన్నికల్లో జగన్ పార్టీని మట్టి కరిపించడం ఖాయమన్నారు. సమావేశంలో టిడిపి బిసి సాధికార సమితి పాల ఎరకి సంగం కన్వినర్ గురిగింజకుట శివప్రసాద్ నాయుడు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్‌లె అవినీతి జరిగిందంటూ ఎటువంటి ఆధారాలు లేకుండా తప్పుడు కేసులు బనాయించి చంద్ర బాబును అరెస్టు చేయడం అప్రజాస్వామ్యకం అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన పార్టీలు కలసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యకర్తలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

తెదేపా కార్యకర్తలపై

# కక్ష సాధింపు ధోరణి మానుకోవాలి

### నల్లారి తనూజారెడ్డి

**పీలేరు, గుర్రంకొండ, సెప్టెంబరు 20 ప్రభాతవార్తః**



నియోజకవర్గంలోని గుర్రంకొండ మండలాల్లో అక్రమ కేసుల్లో ఆరోపణ నలు ఎదుర్కొంటున్న వారి కుటుంబాల పరామర్శిలో పాల్గొంటూ వారికి అన్నివిధాలుగా ఆదుకుంటామని నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సతీమణి నల్లారి తనూజారెడ్డి వారికి భరోసా కల్పించారు. యువతకు ఉద్యోగాలు కల్పించి ఆదాయాన్ని సష్టించే ఆర్థిక పితామహుడని అన్నారు. గుర్రంకొండ మండలంలో తెదేపాకు అండగా నిలబడి పరారీలో ఉన్న కుటుంబాలను పరామ ర్శిస్తూ పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని ధైర్యంగా ఉండాలని అక్రమ కేసులుతో అయ్యేది ఏమీలేదని అందరిని అన్నివిధాల ఆదుకుంటామన్నారు. తెదేపా జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం ప్రధాన ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు మహా నాయకుడి అక్రమ అరెస్టు మాటల కందని మహా విషాదమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన అరెస్టును నిరసిస్తూ దేశ వ్యాప్తంగా నిరసనలు ర్యాలీలు, ధర్నాలతో రగులుతున్న జ్వాలలతో అట్టుడుకుతుందని, రాష్ట్ర ప్రజలు వైకాపా ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయారని చంద్ర బాబును అరెస్టు చేస్తే అవినీతి కనబడాలే కానీ చంద్రబాబు చేసిన అభివద్ధి కనబడు తుందని అన్నారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా నల్లారి కుటుంబానికి కట్టుబడి ఉన్నామని వాస్తవాలు సత్తాలేని కేసులు తలొగ్గేది లేదని గుర్రంకొండ తెదేపా సానుభూతి పరుల కుటుంబాలు గుర్రంకొండ గడ్డ నల్లారి అడ్డా అంటూ చావైనా, రేవైనా ఆకుటుంబంతోనే అంటూ తేల్చేశారు. తెదేపా అధినేత అక్రమ కేసుల నుంచి విడుదల కావాలని వినాయకస్వామికి పూజలు చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చంద్రబాబునాయుడు చేపట్టి న సభలు సమావేశాలకు వస్తున్న జనాధరణ చూసి ఓర్వలేక ఓడిపోతారన్న భయంతో అక్రమ కేసులుకు వడికట్టారని అన్నారు. తెదేపా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కిశోర్‌కుమార్ రెడ్డికి అండగా నిలబడ్డారన్న అక్కసుతో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కావాలని కక్షతో అక్రమ కేసులు బనాయించారని, నియోజకవర్గంలో తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కొనలేక కక్షసాధింపు చర్యలకు పాల్పడు తున్నారని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. అనవసరంగా రైతులు, ప్రజలపై అక్రమ కేసులు నమోదు చేసి ఆనందం పొంతున్నారని విమర్శలు గుప్పించారు. తమపై ఎన్ని కేసులు పెట్టినా ఎన్ని అవాంతరాలు సష్టించినా ఇబ్బందులకు గురి చేసినా భయపడేది లేదని రాష్ట్రం నుంచి రాక్షస ప్రభుత్వానికి తరిమి కొట్టే రోజులు దగ్గర పడ్డాయన్నారు.

# 10వేల మందికి అన్నదానం

**ప్రొద్దుటూరు అర్బన్ సెప్టెంబర్ 20**



గణేష్ నిమర్జనోత్సవం పురస్కరించుకొని నియోజకవర్గ పరిధిలోని దాదాపు 22 గణేశా మంటపాల వద్ద బుధవారం మధ్యాహ్నం కొనిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ అధ్యక్షుడు కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి దాదాపు పదివేల మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఆర్ రమేష్ యాదవ్, 19వ వార్డు కౌన్సిలర్ మునీర్, వైసీపీ నాయకులు పొట్టు లక్ష్మిరెడ్డి, 13వ వార్డు మెంబర్ యువ నాయకుడు కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, దుగ్గిరెడ్డి రఘునాథ్ రెడ్డి, రవి, వెళ్లాల భాస్కర్, పలువురు వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ కొనిరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మనసులో సుస్థిర స్థానం గౌరవం సంపాదించుకున్న కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, నేడు పదివేల మందికి అన్నదానం చేయటం తనకి ఎంతో సంతోషాన్నిస్తోందని, ఇలాంటి కార్యక్రమాలు కొనిరెడ్డికే సాధ్యమని ఆయన కొనియాడుతూ, ప్రజలకు మరోమారు వినాయక చవితి శుభాకాం క్షలు తెలియజేశారు. అనంతరం కొనిరెడ్డి మాట్లాడుతూ, రెండు సంవత్సరాల నుండి రోజు పేద, దిగువ మధ్య తరగతి ప్రజలకు 10 రూపాయలకే భోజనం అందిస్తున్నామని, ఇలాంటి సందర్భంలో గత సంవత్సరం వినాయక చవితికి పురస్కరించుకొని నాడు 2000వేల మందికి అన్నదానం చేసామని గుర్తు చేశా రు. అభిమానులు, గణేష్ మండపాల నిర్వాహకులు తనను ఈ సంవ త్సరం ప్రత్యేకంగా కలిసి అన్నదానం చేయమని కోరగా, నేడు దాదాపు పదివేల మందికి అన్నదాన కార్యక్రమంలో భాగంగా రుచికరమైన కలర్ రైస్, దాల్చా, గోంగూర, పెరుగన్నం, గుమగుమలాడే శనిగబేడల బెల్లం పాయసం చేయించి ప్రత్యేకంగా వారి కోసం పంపామని, ప్రజలు తనను తన కుమారుడిని ఆశీర్వదించమని ఆయన కోరారు. కార్యక్రమంలో గణేష్ మంటపాల నిర్వాహకులు, యువకులు, కొనిరెడ్డి అభిమానులు, వైసీపీకార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్‌భాస్కర్‌రెడ్డికి 12రోజుల ఎస్కార్ట్ బెయిల్ మంజూరు



**పులివెందుల, సెప్టెంబరు 20, ప్రభాతవార్త**

మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో అరెస్టైన వైఎస్ భాస్కర్‌రెడ్డికి సీబీఐ కోర్టు 12రోజులు ఎస్కార్ట్ బెయిల్ మంజూరు చేసింది. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తండ్రి అయిన వైఎస్ భాస్కర్‌రెడ్డిని సీబీఐ అధికారులు ఏప్రిల్ 16న ఆదివారం ఉదయం పులివెందులలోని తన నివాసం వద్ద 120బి, రెడ్ విత్, 201, 302 ఐపీసీ కింద కేసు నమోదు చేసి హైదరాబాదుకు తరలించారు. సీబీఐ కోర్టులో హాజరు పరచగా కోర్టు రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు. అయితే వైఎస్ భాస్కర్‌రెడ్డి అనారోగ్యం కారణంగా 15రోజులు బెయిల్ ఇవ్వాలని సీబీఐ కోర్టును కోరగా 12రోజులు బెయిల్ మంజూరు చేసింది. ఆ తరువాత కోర్టులో లొంగిపోవాలని న్యాయస్థానం ఆదేశించింది. దీంతో వైకాపా శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

# అల్పాహార కౌంటర్‌ను ప్రారంభించిన టీడీపీ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి



**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**

కడప దేవుని కడప పాత కడప చెరువు వద్ద వినాయక చవితి ఉత్సవాలు ముగించుకొని వినాయక విగ్రహాలు నిమజ్జనం కోసం విచ్చేస్తున్న ప్రజలకు, భక్తులకు ఉచిత అల్పాహార కౌంటర్‌ను టీడీపీ నియోజక ఇన్‌ఛార్జి ఆర్.మాధవిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసిన దేవుని కడప మాజీ సర్పంచ్ టి.కృష్ణారెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాలకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఎద్దుల శంకర్, గురువయ్య పాల్గొన్నారు. వినాయక నిమజ్జనం కార్యక్రమానికి విచ్చేస్తున్న ప్రజలకు, భక్తులకు సమోసా, గుగ్గిల్లు, వాటర్ బాటిళ్లను అందజేశారు.

## అక్రమ కేసుల్లో రెడ్డి జేఏసీ సభ్యులను ఇరికించడంపై డీఎస్పీకి ఫిర్యాదు

కలికిరి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:



ఇటీవల అంగళ్లులో జరిగిన కేసులలో రెడ్డి జేఏసీ సభ్యులను అక్రమంగా ఇరికించడంపై రెడ్డి జేఏసీ కార్యవర్గ సభ్యులు అన్నమయ్య జిల్లా డీఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగింది. గత నెల 4వ తేదీ అంగళ్లులో జరిగిన దాడులలో ఎలాంటి సంబంధం లేకున్నా రెడ్డి జేఏసీ సభ్యులను నిరాధరణ ఆరోపణలతో కేసులలో ఇరికించడం జరిగిందన్నారు. రెడ్డి జేఏసీ కార్యవర్గం 450 మంది సభ్యులతో రాజకీయ పార్టీలకు అతీతంగా సేవా దృక్పథంతో సేవలు అందించడం జరుగుతోందన్నారు. ఆ కేసులలో రాష్ట్ర రెడ్డి జేఏసీ కార్యవర్గ సభ్యులు పులి సత్యనారాయణరెడ్డి, ఆర్.భాస్కర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, రెడ్డప్పరెడ్డి, ఆర్.మల్‌రెడ్డి, ఇంకా పలువురిని అంగళ్లలో జరిగిన దాడిలో ఎలాంటి సంబంధం లేదన్నారు. అయినప్పటికీ కేసులో ఇరికించారని సంబంధిత ఉన్నతాధికారులు సమగ్ర జరిపి దాడుల్లో పాల్గొనని రెడ్డి జేఏసీ కార్యవర్గ సభ్యులను కేసులో నుంచి తప్పించి న్యాయం చేయాలని జిల్లా పోలీసు అధికారులకు రెడ్డి జేఏసీ కార్యవర్గ సభ్యులు విన్నవించారు. కార్యక్రమంలో రెడ్డి జేఏసీ కార్యవర్గ న్యాయ సలహాదారుడు రాంప్రసాద్‌రెడ్డి, నాయకులు సహదేవరెడ్డి, వెంకటనారాయణరెడ్డి, రామిరెడ్డి, వై.ఆదినారాయణరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, పలువురు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్టు సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

పీలేరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్తః



స్థానిక ఇందిరమ్మ నగర్ బి బ్లాక్‌లో సయ్యద్ కరీం ఇల్లు బుధవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షార్టు సర్క్యూట్ కారణంగా ఇల్లు మంటల్లో కాలి దగ్ధమైన విషయం తెలుసుకున్న 9వ వార్డుమెంబరు వేంపల్లె అబ్దుల్‌ఖాదర్ బాషా, ఎంపీటీసీ సభ్యులు చీకటిపల్లె బోగేష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కలికిరి మండల తహశీల్దారు కార్యాలయం వారికి సమాచారం అందించి స్థానిక వీఆర్వో హాజరై రిపోర్టు వ్రాసుకుని నివేదికలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఎంపీటీసీ భోగేష్ తక్షణ సాయంగా 50 కిలోల బియ్యం ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో వైసీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ భానుప్రకాష్, వైసీపీ నాయకులు హనీఫ్,ఫయాజ్, శామీర్‌ఖాన్ పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి ప్రభుత్వం ద్వారా అందవలసిన సహాయం మన ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని చెప్పారు.

## గాజుగ్లాసు గుర్తుపై జనసేన పార్టీ సంబరాలు



మదనపల్లె, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :

ఎన్నికల సంఘం జనసేన పార్టీకి గాజుగ్లాసు గుర్తు రీ షెడ్యూల్ చేసిన సందర్భంగా జనసేన పార్టీ నాయకులు సంబరాలు జరిపారు. నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు శ్రీరామరామాంజనేయులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత, సీనియర్ నాయకులు హరిప్రసాద్‌ల ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజావ్యతిరేక వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గర పడుతున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో పొత్తుగా పోటీ చేస్తున్న జనసేన, టిడిపి పార్టీలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుణలావరాజు, రామిశెట్టి నాగార్జున, మల్లిక, లక్ష్మమ్మ, ధరణి, షేక్ అయాజ్, విజయకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గుండెవైద్యశిబిరానికి విశేషస్పందన

మదనపల్లె, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :



భారతీయ అంబేద్కర్ సేన, విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ యాజమాన్యం సంయుక్తంగా నిర్వహించిన ఉచిత గుండె వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. బుధవారం పట్టణంలోని విజయభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో నారాయణ హృదయాలయ వైద్యులతో వైద్యశిబిరం జరిగింది. ఈ శిబిరంలో 436మందికి స్క్రీనింగ్ చేసి 18మందికి శస్త్రచికిత్సలకు వైద్యులు రెఫర్ చేశారు. గుండెవైద్యంలో ప్రఖ్యాతగాంచిన వైద్యులు కార్డియాలజిస్టు మంజునాథ్‌బాబు, క్లినికల్ కార్డియాలజిస్టు డాక్టర్ కిరణ్‌కుమార్‌తో పాటు టెక్నీషియన్స్ వైద్యశిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయభారతి స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు, భాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్‌లు మాట్లాడుతూ నిరుపేదలకు ఈ వైద్యశిబిరం ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెడ్డిరాణి, వైకాపా నాయకులు సాయిశేఖర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు ఆరోగ్యం కోసం పూజలు

మదనపల్లె, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :



అక్రమంగా అరెస్టు అయి రాజమండ్రి జైలులో ఉన్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యం బాగుండాలని బుధవారం జనసేన, టిడిపి పార్టీ నాయకులు కలసి శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి మాట్లాడుతూ ప్రజావ్యతిరేక విధనాలను ప్రశ్నించినందుకే చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేశారన్నారు. అక్రమ అరెస్టులకు నిరసిస్తూ నిరాహరదీక్ష చేస్తే కార్యకర్తలను అరెస్టు చేయడం భావ్యం కాదన్నారు. వైకాపా ప్రభుత్వానికి దగ్గరలోనే ప్రజలు చమరగీతం పాడుతారన్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, చంద్రబాబు నాయుడు విజయభేరిని ఎవరూ అడ్డుకోలేరన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తనయుడు జునైద్ అక్బరీ, నాయకులు జంగాల శివరామ్, సనావుల్లా, జగదీష్, గడ్డం లక్ష్మీపతి, కుమార్, ప్రసాద్, మోహన్‌క్రిష్ణ, నవీన్‌చౌదరి, బాలుస్వామి, రెడ్డిబూ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతకు నివాళ్లు



పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 20ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ టీడీపీ నాయకులు లింగారెడ్డిపల్లి కలసపాడుకు మండలం హరి జనవాడకు సగిలి డేవిడ్ మృ తి చెందాడు. విషయం తెలు సుకున్న టీడీపీ బద్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశయ్య డేవిడ్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డేవిడ్ మృతి పార్టీకి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జనం

మదనపల్లె, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :



పట్టణంలోని పలు ప్రాంతాల్లో బుధవారం వినాయక నిమజ్జనం ఘనంగా జరిగింది. వినాయక చవితి పండగ మూడురోజులు అయిన సందర్భంగా పలు వార్డుల్లో వినాయకున్ని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. వినాయకుని నిమజ్జనంలో ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి పోలీస్‌బందోబస్తు నిర్వహించారు. పట్టణంలోని అనపగట్టు, నీరుగట్టువారిపల్లె, రామారావుకాలనీ, బికెపల్లి, వైఎస్ఆర్ కాలనీ, చీకలిగుట్ట ప్రాంతాల్లో వినాయుని నిమజ్జనం వైభవంగా జరిగింది. పట్టణ శివారు ప్రాంతాల్లోని చెరువుల వద్దకు తీసుకెళ్లి వినాయక విగ్రహాలు నిమజ్జనం చేశారు.

## నిమ్మనపల్లెలో వినాయక నిమజ్జనం

నిమ్మనపల్లె, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :



మండలంలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం వినాయక నిమజ్జనం ఘనంగా జరిగింది. వినాయక చవితి పండగ మూడురోజులు అయిన సందర్భంగా పలు చోట్ల వినాయకున్ని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. మండలంలోని నిమ్మనపల్లె, తదితర గ్రామీణ ప్రాంతాల్లో వినాయక నిమజ్జనం నిర్వహించి పలువురికి అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. వినాయకుని నిమజ్జనంలో ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి పోలీస్‌బందోబస్తు నిర్వహించారు. అనంతరం పలుచోట్ల వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలను మూడురోజులు అనంతరం చెరువుల వద్దకు తీసుకెళ్లి వినాయక విగ్రహాలు నిమజ్జనం చేశారు.

## బ్రాందీషాపులు తనిఖీ

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :



పట్టణంలోని పలు బ్రాందీషాపులను బుధవారం జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారిణి షేక్ అయిషా బేగం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పట్టణంలోని పలు బార్అండ్ రెస్టారెంట్లను తనిఖీ చేసి ప్రభుత్వ బ్రాందీదుకాణాల రికార్డులను పరిశీలించారు. ఈసందర్గంగా ఆమె మాట్లాడుతూ స్టాకు రికార్డులను సక్రమంగా నమోదుచేసుకోవాలని సూచించారు. ఈమెతో పాటు పలువురు పాల్గొన్నారు.

## చిన్నారులకు వ్యాధినిరోధక టీకాలు

కలికిరి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లో బుధవారం వైద్యసిబ్బంది చిన్నారులకు, గర్భవతులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం రమాదేవి, ఎంఎల్‌హెచ్‌పీ సాహిదీలు మాట్లాడుతూ ప్రతి బుధ, శనివారాల్లో వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు, గర్భవతులు, బాలింతలకు ప్రభుత్వం అందించే వ్యాధినిరోధక టీకాలు వేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు సుమలత, ఖాదర్‌బీ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## జై..భోలో గణపతి మహరాజ్‌కే..జై

### వినాయక నిమజ్జనం వేడుకల్లో చిన్నారులు

రామసముద్రం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :



రామసముద్రం మండలంలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం వినాయక నిమజ్జనం ఘనంగా జరిగింది. వినాయక చవితి పండగ మూడురోజులు అయిన సందర్భంగా పలు పంచాయితీల్లోని గ్రామాల్లో వినాయకున్ని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. వినాయకుని నిమజ్జనంలో ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి పోలీస్‌బందోబస్తు నిర్వహించారు. మండలంలోని తిరుమలరెడ్డిపల్లె, మినికి గ్రామీణ ప్రాంతాల్లో వైభంగా వినాయకుని ఊరేగింపు నిర్వహించారు. వెంకటరమణ కుమారుడు భరత్, భారతిల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ చంద్రశేఖర్ గట్టిబందోబస్తు నిర్వహించారు. అనంతరం చెరువుల వద్దకు తీసుకెళ్లి వినాయక విగ్రహాలు నిమజ్జనం చేశారు.

## మంచినీటి సమస్య పరిష్కారం

కలికిరి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ గాజుల బండ కురవపల్లెలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, కార్యదర్శి గాయత్రిలు గ్రామంలో నెలకొని ఉన్న మంచినీటి సమస్యను పరిష్కరించారు. గ్రామంలో రక్షిత మంచినీటి బోరు, స్టాటర్ మరమ్మతులకు గురైంది. సమాచారం తెలుసుకున్న సర్పంచ్ వెంటనే స్పందించి మరమ్మతులు చేయించి మంచినీటి సమస్యను పరిష్కరించారు. దీంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## మున్సిపాలిటికి ఇద్దరు డిఈలు నియామకం

మదనపల్లె, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

మదనపల్లె మున్సిపాలిటికి ఇద్దరు డిఈలు నియామకం అయ్యారు. ఈ మేరకు బుధవారం డిఈలు మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలుచేపట్టారు. మున్సిపల్‌శాఖ ఉద్యోగులకు పదోన్నతిలో భాగంగా విడుదల చేసిన ఉత్తర్వుల్లో రాయదుర్గం మున్సిపాలిటిలో ఏఈగా పనిచేస్తున్న గోపినాద్‌ను, నంద్యాల మున్సిపాలిటిగా అసిస్టెంట్ ఇంజనీరుగా పనిచేస్తున్న జి.ప్రకాష్‌ను పదోన్నతి కల్పించి మదనపల్లె మున్సిపాలిటికి బదిలీ చేశారు.

## వినాయక విగ్రహాలకు అన్నదానానికి రూ.3.5లక్షలు ఆర్థిక సాయం

రాయచోటి,సప్టంబర్20,ప్రభాత వార్త:

రాజంపేట పార్లమెంట్ పరిధిలోని పలు గ్రామ పంచాయితీలలో వినాయక చవితి పండుగ సందర్భంగా పలు గ్రామాల ప్రజల కోరిక మేరకు విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రాంతంలో అన్నదారం చేయడానికి ఏపీ బిసి చైతన్య సమితి ఎన్నారై ప్రసిడెంట్ తురక వెంకటసుబబ్బయ్య 3.5లక్షలు ఆర్థిక సాయం చేసినట్లు చెప్పారు. పార్లమెంట్ పరిధిలో నిరుపేదలైన పిల్లల చదువు కొరకు అనారోగ్యంతో ఉన్న వారికి తమ వంతు ఆర్థిక సాయం చేయడం జరుగుతుందని తెలిపారు.

## నాగరత్నమ్మ తనపై చేసిన ఆరోపణలు అవాస్థవం

### శివమూర్తి

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :



నాగరత్నమ్మ తనపైచేసిన ఆరోపణలు పూర్తిగా అవస్థామని శివమూర్తి స్పష్టం చేశారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని వేంపల్లిక్రాస్, పప్పిరెడ్డిపల్లె కాలనీలో లేట్ వెంకటరమణ భార్య నాగరత్నకు 2006లో ప్రభుత్వం ఇంటి పట్టాను మంజూరు చేసిందన్నారు. నాగరత్నమ్మ ఇంటి అమ్మడంతో 2015లో ఆమె వద్ద నుంచి రూ.90వేలకి కొనుగోలు చేశారన్నారు. దీంతో నాగరత్న, కుమారుడు సతీష్ విక్రయఅగ్రిమెంటు రాసి ఇచ్చి సంతకాలు చేసి ఓరిజనల్ ఇంటి పట్టాను తనకు అందజేశారన్నారు. అయితే నాగరత్నమ్మ రాద్దాంతం చేస్తొందని, అధికారులు అర్జీలు పెట్టి ఆ ఇల్లు తనకు వర్తించే విధంగా చేయాలని అబద్దాలు చెబుతూ తనపై లేనిపోని ఆరోపణలు చేస్తొందన్నారు. ఇంటి కొనుగోలు సంబంధించిన అన్ని ఆధారాలు ఉన్నాయని ఆమె ఎక్కడికి పిలిచినా వచ్చి రికార్డులు చూపిస్తామని తెలిపారు. ఇప్పటికైనా పోలీసు రెవెన్యూ అధికారులు పత్రాలు పూర్తిగా పరిశీలించి తనకు న్యాయం చేయాలని తెలిపారు.

## కలికిరి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డీఎస్పీకి వినతి



పీలేరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్తః

కలికిరి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మదనపల్లె డీఎస్పీని బుధవారం రెడ్డి సంక్షేమ సంఘానికి చెందిన సహదేవరెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి తాటిరెడ్డి శివారెడ్డి, వెంకటనారాయణరెడ్డి, రాజారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రామిరెడ్డి,, మరికొందరు సభ్యులు కలిసి రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు మీద పెట్టిన అక్రమ కేసులకు నిరసన తెలుపుతూ డీఎస్పీకి వినతిపత్రం సమర్పించారు. అందుకు సానుకూలంగా స్పందించి విచారించి న్యాయం చేస్తామని తెలిపారు.

## హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌కు భూమి పూజ

### ఆయుర్వేద వైద్యాధికారి శశిరేఖ

కేవి.పల్లె, సెప్టెంబరు 20 ప్రభాతవార్తః

స్థానిక మండలంలోని గ్యారంపల్లె గ్రామ పంచాయతీ ఆయుష్ వైద్యవిధానానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతగానో కషిచేస్తున్నాయని గ్యారంపల్లె ఆయుర్వేద వైద్యాధికారిణి శశిరేఖ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాచీనమైన భారతీయ వైద్యం ద్వారా ఎంతో ఉపయోగం కలుగుతుందని అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎన్ఏఎం నిదులు కేటాయించారని పేర్కొన్నారు. ఆనిధులతో యోగ హాల్ మరియు ఇతర వైద్య సౌకర్యాలు ఏర్పాటుచేయుచున్నారు . ఆయుర్వేద వైద్యసేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ శశిరేఖ అన్నారు.

## నాయకుల దాతృత్వం

### బాధితునికి బియ్యం, ఆర్థిక సాయం అందజేత

కలికిరి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:



కలికిరి పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో విద్యుత్తు షార్టసర్క్యూట్‌తో బాధితుడు సయ్యద్ కరీం ఇళ్లు పూర్తిగా దగ్ధమైంది. దీంతో ఇంట్లోని అన్ని వస్తువులు, బియ్యం, దగ్ధం కావడంతో బాధితుడు కుటుంబ సభ్యులు వీధిన పడ్డారు. దీంతో స్థానికులు ఎంపీటీసీ బోగేష్, పంచాయతీ వార్డు మెంబర్ వేంపల్లె ఖాదర్‌బాషా, దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీటీసీ బోగేష్ కలికిరి మండలం వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ భానుప్రకాష్, పెయింట్ దుకాణం యజమాని ఫయాజ్, కలికిరి మండలం మైనార్టీ జేఏసీ అధ్యక్షుడు హనీఫ్‌లు స్పందించి సంఘటనా స్థలాన్ని సందర్శించి విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌పై రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. స్పందించిన బోగేష్ తన వంతు సాయంగా 50 కేజీలు బియ్యం, నగదు, పెయింట్ షాప్ యజమాని నగదును బాధితుడు సయ్యద్ కరీంకు అందజేసి తమ దాతృత్వం చాటుకున్నారు. వార్డు మెంబర్ వేంపల్లె ఖాదర్‌బాషా మాట్లాడుతూ సమస్యను ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేలా చూస్తామని బాధితుడికి భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో యూత్‌కన్వీనర్ షామీర్‌ఖాన్, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్కూటీ అదుపుతప్పి యువకుడు మృతి

కొండాపురం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :

కొండాపురం మండలంలోని అనంతపురం దాటిన తరువాత కనుమ కింద ఎస్సీ కాలనీలోకి ఎదురుగా బుధవారం సాయంత్రం స్కూటీ అదుపుతప్పి యువకుడు మృతిచెందినట్లు ఎస్సై యోగేంద్ర తెలిపారు. మండలంలోని చౌటుపల్లెకు చెందిన ఆర్.రాజేష్ (30) తన వ్యక్తిగత పనిమీద స్కూటీలో తాడిపత్రి-ముద్దనూరు హైవేపై వస్తుండగా ఎస్సీ కాలనీకి ఎదురుగా వచ్చే సరికి అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుతూ కల్వర్టు వద్ద ఉన్న గుంతను గమనించక కిందపడి సుమారు 10మీటర్లు స్కూటీతో సహ ఈడ్చుకుంటూ పోయినట్లు ఎస్సై తెలిపారు. ఈ ప్రమాదంలో రాజేష్ తలకు బలమైన రక్తగాయం తగిలి ఎక్కువ రక్తం పోయిందన్నారు. దీంతో 108 ఆంబులెన్స్‌లో తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేయించినట్లు తెలిపారు. సాయంత్రం 5.00గంటల తరువాత గాయపడిన యువకుడు మృతిచెందినట్లు సమాచారం అందిందని ఎస్సై చెప్పారు.

## తెదేపా కార్యాలయం వద్ద విఘ్నేశ్వరుని లడ్డూ వేలంపాట

పులివెందుల, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :



పులివెందులలో నూతనంగా నిర్మించిన తెదేపా కార్యాలయం వద్ద మొదటిసారి వినాయకచవితి పండుగ సందర్భంగా వినాయకుడి ప్రతిమను ఏర్పాటు చేసి పూజలు చేశారు. ఇక్కడ మొదటిసారి జరిగిన వేలంలో తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి రూ.45999లకు లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం సింహాద్రిపురం తెదేపా నాయకులు జోగిరెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ తూగుట్ల మధుసూధన్‌రెడ్డి, తదితరులు ఆయనను ఘనంగా సన్మానించారు.

## నేటి నుంచి మున్సిపల్ కార్మికులు ఆందోళనలు

మదనపల్లె, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :

రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు ఈనెల 21నుంచి 27వరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఏఐటియుసి కార్యదర్శి నాగరాజు తెలిపారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ కమీషనర్ ప్రమీలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల హామీల్లో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. 22న మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం ఉంటుందన్నారు. 24న మావనహారం, 25న జిల్లాకలెక్టర్‌కు వినతిపత్రం, 26న ఆర్డీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో నాయకులు వృద్విరాజ్, వాసు, సాంబశివనాయక్, లోకేష్, ఓబులేస్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి తరలివెళ్లిన గణనాధులు

### పెద్దఎత్తున అన్నదానాలు : అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

చిట్వేలి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త



చిట్వేలి మండల వ్యాప్తంగా మూడో రోజైన బుధవారం పలు గ్రామాల్లో గణనాథుని విగ్రహాలు నిమజ్జనానికి బయలుదేరాయి. ప్రశాంత వాతావరణంలో పోలీసులు నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించారు. మధ్యాహ్నం కార్యనిర్వాహకులు, దాతలు ముందుకొచ్చి పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నపిల్లలు, పెద్దలు, మహిళలు వయోభేదం లేకుండా రకరకాల రంగులు పులుముకొని 'గణపతిపప్పా మోరియా' అంటూ నినాదాలు చేస్తూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. పలు ప్రైవేటు పాఠశాలలకు నిమజ్జన సందర్భంగా సెలవు ప్రకటించడంతో పిల్లల ఆనందం రెట్టింపు అయ్యింది. ముఖ్యంగా గ్రామాల్లో ఉదయం నుంచి పండుగ వాతావరణం కనిపించింది. రాజుకుంట, అనుంపల్లి, చెర్లోపల్లి, బాకరాపురం,చిట్వేలిటౌను, గరుగుపల్లి, ఈడిగపల్లి, సిద్దారడ్డిపల్లి, కెఎస్ అగ్రహారం, మార్గోపల్లె, ఎన్.ఉప్పరపల్లి, నేతివారిపల్లె, తుమ్మకొండ, నక్కలపిల్లి, వెంకటరాజుపల్లి తదితర గ్రామాల్లో గణనాధుని నిమజ్జనం గావించారు. సమైక్యంగా యువత గ్రామస్థుల సహకారంతో భారీఎత్తున అన్నదానాలు, అమ్మవారిశాల నందు, హోటల్ గణేష్‌వారు ఎస్‌బిఐ శాఖ పక్కన మధ్యాహ్నం పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు.కార్యక్రమాల్లో గ్రామ యువత పెద్దలు, పిల్లలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక విగ్రహాల నిమజ్జనం

### తరలిపోయిన గణనాథుడు

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలో ఘనంగా వినాయకుని విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా సిఐ మధుసూదన్‌రెడ్డి పోలీసుల ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మధుసూదన్‌రెడ్డి పర్యవేక్షణలో వినాయక విగ్రహాలను పలు ప్రాంతాలకు ఘనంగా తరలించారు. ముఖ్యంగా రైల్వేకోడూరు పట్టణంలో పూర్తిస్థాయిలో విగ్రహాలను బుధవారం సాయంత్రానికి చాలావరకు నిమజ్జన కార్యక్రమానికి కట్టుదిట్టంగా తరలించారు. సిఐ తమ సిబ్బందితో పూర్తిస్థాయిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మధ్యాహ్నం 3 గంటల నుండి విగ్రహాలను నిర్వహించారు.

## మహిళా బిల్లులో అన్ని వర్గాలను సంతృప్తి పరచాల్సి ఉంది

### – జిల్లా బీసీ సంఘ నాయకుడు మనిగే భాస్కర్ నాయుడు

తంబళ్లపల్లె, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లు తేవడం హర్షణీయ మని అయితే మహిళా బిల్లులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా ర్టీలకు ప్రత్యేక కోటా ఏర్పాటు చేస్తే బాగుంటుందని అన్న మయ్య జిల్లా బీసీ సంఘం నాయకుడు మనిగే భాస్కర్ నాయుడు అభిప్రాయపడ్డారు. బుధవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ అణగారిన వర్గాల మహిళల రిజర్వేషన్ల కోసం అన్ని రాజకీయ పార్టీలలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆయా రాజకీయ పార్టీలపై ఒత్తిడి తేవాల్సి ఉందన్నారు. అలా చేయని నాడు బడుగు బలహీన వర్గాల ద్రోహులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. మహిళా రిజర్వేషన్లను సామాజిక న్యాయసూత్రం పాటించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు ప్రత్యేక కోటా లేకుండా 1996లోని పాత బిల్లును యథాతథంగా పెట్టడాన్ని బీసీ మహిళా సంఘాల తరుపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. జనగణన జరపకుండా ఓట్ల రాజకీయంతో బడుగు బలహీన వర్గాలను తప్పుదోవ పట్టించాలని చూస్తే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## గంగమ్మ ఒడికి గణనాధులు

### – పటిష్ట ఏర్పాట్లు చేసిన ఎస్ఐ వెంకటశివకుమార్

గాలివీడు, సెప్టెంబర్ 20(ప్రభాతవార్త):



మండలంలోని అరవీడు గ్రామం కుషావతి నదిలో మూడవ రోజు బుధవారం గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేశారు. డప్పు చప్పుళ్ల మధ్య యువత, మహిళలు నృత్యాలు చేస్తూ ఏకదంతుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేశారు. సరిహద్దు మండలం పెద్దమండెం, గాలివీడు నుండి దాదాపు 30 విగ్రహాల వరకు నిమజ్జనం చేశారు. గతంలో వెలిగల్లు జలావయంలో నిమజ్జనం చేస్తున్నప్పటికీ ప్రస్తుతం ఆ నీటిని శుద్ధిజలంగా మార్చి రాయచోటికి తరలిస్తున్నందున జలకాలుష్యాన్ని నియంత్రణలో భాగంగా ఈ ఏడు అనుమతులను రద్దు చేసినట్లు అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ వెంకటశివకుమార్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మహిళా పక్షపాతి మోదీజీ

### రాజంపేట పార్లమెంటు జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్

పీలేరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్తః



పీలేరు పట్టణంలో రాజంపేట పార్లమెంటు జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ విస్తతంగా పర్యటించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి పులి నరేంద్ర కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి వినాయక ఉత్సవ కమిటీ పిలుపు మేరకు సామూహిక వినాయక నిమజ్జనం ఉత్సవంలో పాల్గొని జెండా ఊపి ఊరేగింపు ప్రారంభించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా ఇంతవరకు అనేక పర్యాయాలు పరిపాలించినటవంటి అనేక రాజకీయ పార్టీలు మహిలలను కేవలం ఓటు బ్యాంకు మాత్రమే పరిగణలోకి తీసుకోవడం జరిగిందని మోడీగారు అధికారంలోకి వచ్చిన అతి కొద్ది సమయంలోనే మహిళా సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలతో కూడినటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అంతేకాకుండా పథకాలకు మాత్రమే పరిమితం కాకుండా చట్టసభలలో కూడా పురుషులతో సమానంగా మహిళలు కూడా అత్యున్నత స్థానాలను అధిరోహించాలని చెప్పినటువంటి ఏకైక లక్ష్యంతో భాజాపా కేంద్ర, ప్రభుత్వం గౌరవ నరేంద్రమోడీ సారథ్యంలో మహిళా సాధికారత కోసం సబ్‌కాసాత్ సబ్‌కా విశ్వాస్ నినాదం కేవలం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో కూడా ఉండాలని పార్లమెంటులోని సభలో మహిళా సాదికారత బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్దతకు ఆమోదం తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి నారీ శక్తివందన్ అనే నామకరణం కూడా చేయడం జరిగిందని తెలియజేశారు. నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యవర్గ సభ్యులు రఘురాంరెడ్డి వెంకటరమణ, తాతయ్య, నిమ్మనపల్లె పురుషోత్తం, మహదేవనాయుడు, సుధారాణి, వెంకటాద్రి, పీఎం ఖాన్, రామాంజులు, నాగేంద్ర, బాజాపా నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల చేతిలోనే దేశభవిష్యత్తు

– సమాజానికి దిశా నిర్దేశకులు ఉపాధ్యాయులే
– ఉపవిద్యాశాఖాధికారి వరలక్ష్మీ



**సంబేపల్లె, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**

దేశ భవిష్యత్తు రూపుదిద్దుకునేది పాఠశాలలోనే అని, అందుకు ఉపాధ్యాయులే కీలకపాత్ర పోషిస్తున్నారని రాయచోటి ఉప విద్యాశాఖాధికారిని వరలక్ష్మీ అన్నారు. సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉదయం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మార్ల ఓబుల్‌రెడ్డికి సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ డీఈవో వరలక్ష్మీ మాట్లాడుతూ విద్యాపరంగా సామాజికపరంగా ఉత్తమ సేవలు అందించినప్పుడే ఉపాధ్యాయులకు గుర్తింపు లభిస్తుందన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు. ప్రస్తుత ఉపాధ్యాయులు మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు సామాజిక స్పృహ, శాస్త్రీయత గురించి నేర్పించాలన్నారు. జిల్లా నుంచి రాష్ట్ర స్థాయిలో మార్ల ఓబుల్‌రెడ్డి ఒక్కరే ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం గర్వకారణమన్నారు. జీవశాస్త్ర ఉపాధ్యాయులుగానే కాకుండా జిల్లా సైన్స్ అధికారిగా కూడా ఓబుల్‌రెడ్డి ఉత్తమ సేవలను అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాల, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, డీఈవో కార్యాలయ ఏడీ ప్రసాద్‌బాబు, సీఎంవో కరుణాకర్, ఏఎస్‌ఓ నాగేంద్రరెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ శ్రీనివాసరాజు, పీఎస్‌టీయూ నాయకులు జక్రియబాషా, వైఎస్‌ఆర్‌టీఎఫ్ నాయకులు రెడ్డప్పరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, ఎస్‌టీయూ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, శివారెడ్డి, డీసీఈబీ కార్యదర్శి నాగమునిరెడ్డి, స్థానిక వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ రామచంద్ర, పాఠశాల విద్యా కమిటీ మాజీ ఛైర్మన్ వాసుదేవరెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయకుని పూజల్లో పంతగాని

**రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు పట్టణంలోని బాలానగర్, పలు ప్రాంతాల్లో వినాయకుని పూజా కార్యక్రమాలకు తెలుగుదేశంపార్టీ యువ నాయకులు పంతగాని నరసింహప్రసాద్, రాష్ట్ర తెలుగుయువత నాయకులు బొక్కసం సునీల్‌లు ప్రత్యేకంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంతగాని నరసింహప్రసాద్ గ్రామస్థులతో మమేకమై వారితో పాటు విఘ్నేశ్వరుని పూజల్లో పాల్గొని తెలుగుదేశంపార్టీ జాతీయ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సురక్షితంగా జైలు నుండి విడుదల కావాలని తాను పాల్గొన్న వినాయక విగ్రహాల వద్ద ఆత్మశుద్ధితో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు పంతగాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ యువ నాయకులు కస్తూరి దినేష్, చంద్రయ్య, అమర్‌తో పాటు జనసేనపార్టీకి చెందిన ముత్యాల కిషోర్, ముద్దపోలు సభాపతి, మందపాటి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాలకు పేర్లు నమోదు చేసుకోండి

**దువ్వూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**

రబీ సీజన్‌లో రైతులకు 80% సబ్సిడీపైన మినుములు, జొన్న, మొక్కజొన్న విత్తనాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని వాటికోసం రైతులు తమ పేర్లు ముందుగా రైతు బరోసా కేంద్రాల్లోని వ్యవసాయ సహాయ సిబ్బంది వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. కేసీ కాలువ ఆయకట్టు కింద ఈ ఏడాది నీరు వచ్చే అవకాశం లేనందున కేసీ కాలువ రైతులకు 80% సబ్సిడీతో మినుములు, జొన్నలు, మొక్కజొన్నలు అందించేందుకు ఏర్పాట్లు చేసిందన్నారు. అందులో భాగంగా రైతులు ఆర్‌బీకేలలో తమ వన్-బి, అడంగల్‌తో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. రెండు మూడు రోజుల్లో నమోదు చేసుకున్న వారికి విత్తనాలు అందజేయడం జరుగుతుందన్నారు. మండలంలో కేసీ కాలువ రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

# ఘనంగా గణనాథుల నిమజ్జనం

**లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**



వినాయక చవితి పురస్కరించుకొని 3 రోజులుగా మండలంలో వినాయకుడికి ఘనంగా పూజలు నిర్వహించారు. బుధవారం చౌటపల్లె, కొత్తపల్లి, అనంతపురం కస్తూరి రాజుగారిపల్లె లక్కిరెడ్డిపల్లె, దప్పేపల్లి, కోనంపేట, కురునూతల గ్రామాల్లో వినాయకుడి నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. పలు వినాయక విగ్రహాల వద్ద భారీగా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. చౌటపల్లెలోని వినాయకుడి ఉత్సవ విగ్రహం వద్ద లడ్డూ వేలం పాటను రూ.40వేలకు స్వామి లడ్డును రమేష్ దక్కించుకున్నారు. యువత పూలు చల్లుకుంటూ టపాసులు పేలుస్తూ బాజా భజంత్రీలు వాయించుకుంటూ వినాయకుడు ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఎస్సై మల్లికార్జునరెడ్డి తమ సిబ్బందితో వినాయకుని ఉత్సవ విగ్రహాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# కేఎస్ఆర్ఎంలో ఘనంగా గణపయ్య నిమజ్జనోత్సవం



**కడప, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**

కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో నిమజ్జన ఊరేగింపు గణపతి బప్పా మోరియా, జై బోలో గణేష్ మహారాజ్ కి జై, అనే నినాదాలతో కళాశాల విద్యార్థిని,విద్యార్థులు, సిబ్బంది, పండుగ వాతావరణంలో సందడిగా నిర్వహించారు. కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమం కందుల గ్రూప్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ, కార్యనిర్వాహకులు, గణపతి మహోత్సవం ద్వితీయ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా కళాశాల ప్రాంగణంలో గణపతి మూల విరాట్ వద్ద పూజా కార్యక్రమంతో పాటు, హోమం, ఉట్టి కొట్టడం, సాంస్కృతిక కార్యక్రమాలు వంటివి నిర్వహించగా, తదుపరి అన్నదాన కార్యక్రమం, లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో ఏ.ఎమ్. ఆర్ కన్స్ట్రక్షన్ (కడప) అధినేత అనిల్ రు 1,50,116/- (ఒక లక్షా యాభై వేల నూట పదహారు రూపాయలు) దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ఛైర్మన్ కందుల మదన్మోహన్ రెడ్డి, కరస్పాండెంట్, ట్రెజరరీ కందుల రాజేశ్వరమ్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, కేఎల్ఎం మహిళ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.రత్నమ్మ, కేఓఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ లికితా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్ కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు కార్యనిర్వాహక సిబ్బంది, వివిధ విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని స్వామివారి నిమజ్జనాన్ని విజయవంతం చేశారు.

# మలిశెట్టిని వరించిన మరో పదవి

**చిట్వేలి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ కనీస వేతనాల అడ్వైజరీ బోర్డుమెంబరుగా మలిశెట్టి వెంకటరమణను నియమిస్తూ లేబర్ కమిషన్ ముఖ్య కార్యదర్శి హరి జవహర్‌లాల్ మంగళవారం ఉత్తర్వులు ఇచ్చారు. రెండేళ్ల పాటు మలిశెట్టి వెంకటరమణ ఈ పదవిలో కొనసాగనున్నారు. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గానికి చెందిన మలిశెట్టి వెంకటరమణ వైఎస్ఆర్‌సిపి పాదయాత్రలో వైఎస్ జగన్ వెంట నడిచారు. ప్రస్తుతం వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఉన్న మలిశెట్టి వెంకటరమణ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం బాకరాపురం కొత్తపల్లి గ్రామంలో జన్మించారు. రాజకీయాలంటే మక్కువ కావడంతో రాజకీయంగా అంచలంచెలుగా ఎదుగుతూ వస్తున్నారు. తన ఎంపికకు తోడ్పాటు అందించిన ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, పుల్లంపేట ఎంపిపి ముద్దా బాబుల్‌రెడ్డి, చిట్వేలి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి సహకారం మరువలేనన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గం వైఎస్ఆర్‌సిపి నాయకులు, చిట్వేలి మండల నాయకులు మలిశెట్టికి అభినందనలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**కొండాపురం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :**



మండలంలోని తాళ్లప్రొద్దుటూరు పోలీసుస్టేషన్ పరిధిలోని వెంకటాపురం-ఏటూరు గ్రామాల మధ్య జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి ప్రాంతంలో జరిగిన ప్రమాదంలో యువకుడు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి.. ఎర్రగుంట్ల మండలం తిప్పలూరు గ్రామానికి చెందిన హరిక్రిష్ణ(27) అనంతపురం జిల్లాలోని తన భార్య వద్దకు మోటారుబైకుపై బయల్దేరాడు. కొండాపురం మండలంలోని ఏటూరు-వెంకటాపురం గ్రామాల మధ్య జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. వెనుక వస్తున్న మరొక కారు ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో డ్రైవరుకు గాయాలైనట్లు తాళ్లప్రొద్దుటూరు ఎస్సై మోహన్ తెలిపారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం తెలుసుకున్న ఎస్సై తన సిబ్బందితో కలిసి ప్రమాద స్థలానికి వెళ్లి గాయపడిన వారిని, మరణించిన యువకుడిని బయటకు తీసి తాడిపత్రికి తరలించారు. ప్రమాదంపై తాళ్లప్రొద్దుటూరు పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# పగడాలపల్లె వినాయకుని పూజల్లో సాయివికాస్‌రెడ్డి

చిన్నారులచే అభినందనలు అందుకున్న రూపానందరెడ్డి తనయుడు

**రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి ఎదురుగా ఉన్న పగడాలపల్లెలో గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు ముక్కా ఫౌండేషన్ అధినేత రూపానందరెడ్డి తనయుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి గణపతి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయివికాస్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు చూపిస్తున్న ఆదరణ మరువరానిదని అన్నారు. అదేవిధంగా వారిసేవకే తమ కుటుంబం అంకితభావంతో పనిచేస్తామని సాయివికాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వినాయకచవితి నిర్వాహకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలకు మండల స్థాయిలోనే పరిష్కారం

జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో కలెక్టర్ విజయ్‌రామరాజు



కడప సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

స్థానిక సమస్యలకు.. మండల స్థాయిలోనే సంతృప్త స్థాయిలో పరిష్కారం చూపాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులకు సూచించారు. బుధవారం చెన్నూరు మండల ఎంపీడీవో కార్యా లయ ఆవరణంలో.. మండల స్థాయి "జగనన్నకు చెబుదాం" స్పందన కార్య క్రమం జరిగింది. కార్యక్రమంలో కలెక్టర్ వి.విజయ్ రామరాజు తో పాటు.. జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్, కడప ఆర్డీవో ధర్మ చంద్రారెడ్డి హాజరై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యలను స్థానికంగానే పరిష్కరించే దిశగా.. మండల స్థాయిలో ప్రతి బుధ, శుక్ర వారాల్లో ఒక్కొక్క రోజు ఒక్కో మండలంలో.. "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమాన్ని నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు.. గ్రామ స్థాయి సమస్యలు.. మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అయ్యేలా మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే చాలా వరకు ఆయా గ్రామాల్లోని సమస్యలకు సచివాలయాల పరిధిలోనే పరిష్కారం అందివ్వడం జరుగుతోందన్నారు. అర్హతలు ఉండి ప్రభుత్వ పథకాలు అందుకోలేని వారు.. వెంటనే వారి పరిధిలోని సచివాలయాల్లో దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వ పథకాల లబ్ది పొందాలన్నారు. ప్రజల సమస్యలకు మెరుగైన, వేగవంతమైన పరిష్కారం అందించే దిశగా.. ఈ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం మొత్తం చెన్నూరు మండలం చేరుకోవడం జరిగిందని ప్రజలు.. ఈ "కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్, కుప్పం మండల అధ్యక్షుడు ఆర్ సుబ్బారెడ్డి (చిన్న), టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, కనపర్తి ఎంపీటీసీ రఘురామిరెడ్డి, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సొంటం నారాయణరెడ్డి, శివాలపల్లి సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, చెన్నూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ కళ్యాణ్, స్పెషలాఫీసర్ డా. హెచ్. వెంకట సుబ్బయ్య తహసిల్దార్ పఠాన్ అలీ ఖాన్, ఎంపీడీవో సురేష్ బాబు పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యనమ నాగయ్యపల్లెలో గణేష్ లడ్డు ప్రసాదం రూ.1,85,000 పలికింది

**పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 20ప్రభాతవార్త:**



పోరుమామిళ్ళ మండలం యనమ నాగయ్యపల్లెలో రూ.1,85,000 గణపతి లడ్డు పలికింది. అలాగే కమ్మవారిపల్లె లడ్డుపాట కలవకూరి బక్కయ్యగారి శివకుమార్ రూ.1,30,000లకు దక్కించుకున్నారు. యనమ నాగయ్యపల్లెలో గ్రామంలో గత మూడు రోజులు పాటు వినాయక చవితి వేడులను అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి వద్ద మూడు రోజుల పాటు ఉంచి లడ్డు ప్రసాదాన్ని యనమల చలమయ్య, యనమల నాగమణి కుటుంబ సభ్యులు సొంతం చేసుకున్నారు. అలాగే స్వామి వారి వద్ద ఉంచిన కలశం చెంబు నలభై ఒక్క వెయ్యి రూపాయలతో దక్కించుకోగా వారికి విగ్రహ కమిటీ సభ్యులు శాలువా కప్పి ప్రత్యేక బ్యాండ్ మేళ తాళాలతో వారి స్వగృహం వద్దకు తీసుకెళ్లారు.

# అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న

– వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి

**గాలివీడు, సెప్టెంబర్ 20(ప్రభాతవార్త):**



అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద కొలువై ఉన్న వినాయకుడి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన దాతల సహకారంతో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దాదాపు 2 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి పుణ్యకార్యాలతో ప్రజల్లో భక్తిభావం, దాతృత్వగుణం, ఐకమత్యం వంటి సుగుణాలను పెంపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ-2 గాలి శ్రీనివాసులు, కాపు నాయకులు తంగాల వేణుగోపాల్, సచివాలయ కన్వీనర్ సుబ్బారెడ్డి, వైకాపా నాయకులు విశ్వనాథరెడ్డి, గంగాధర్‌నాయుడు, వెంకటాద్రి, ఆదినారాయణరెడ్డి, సూరి, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జనాలు

**రామాపురం,సప్టంబర్20,ప్రభాత వార్త:**



మండలంలోని 13గ్రామ పంచాయితీ పరిదిలోని పలు గ్రామాలలో బుధవారం వినాయక నిమజ్జనాలు నిర్వహించారు. రామాపురంలో జడ్పీటీసీ మానస వెంకట్రమణ, గౌతమ్ పాఠశాల మాఈ మార్కెట్ యార్డ్ చైర్మెన్ రమేష్‌రెడ్డి నల్లగుట్టపల్లె కొత్తపల్లెలో సూరం వెంకట సుబ్బారెడ్డి, ఎంపీటీసీ నాగభూషణం. వినాయక లడ్డూ రూ.30,116లు వేలం పాట పాడి దక్కించుకున్నారు. పలు గ్రామాలలో వినాయక నిమజ్జనాలు కమిటీ సభ్యుల ఆద్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం బాజా బజంత్రీలతో పుర వీధుల్లో తిప్పుకుంటూ గ్రామ శివారున ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు.

# మహిళల అభివృద్దే ప్రదాని లక్ష్యం

**రాయచోటి,సప్టంబర్20,ప్రభాత వార్త:**



మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్న సదుద్దేశ్యంతోనే లోక్‌సభలో మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టిన మహానీయుడు భారత దేశ ప్రధాన మంత్రి మోడీకి మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. రాజంపేట పార్లమెంట్ అద్యక్షులు సానీపాయ లోకేష్, రాయచోటి అసెంబ్లీ కన్వినర్ అరమాటి శివగంగిరెడ్డి ఆద్వర్యంలో నారిశక్తి వందన్ ర్యాలీ బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ సాయిలోకేష్ ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ఈ ర్యాలీ స్థానిక కాలేజి నుండి బస్టాండు వరకు కొనసాగింది, అనంతరం మోడి చిత్రపటానికి మహిళలు క్షీరాభీషేకం చేసి మోడీ వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు.

# అంగరంగ వైభవంగా గణనాదులు ఊరేగింపు, నిమజ్జనం

**పీలేరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్తః**



పట్టణంలో గణనాథులు ఊరేగింపు, నిమజ్జనం కార్యక్రమాలు అంగరంగ వైభవంగా బుధవారం ఉదయం నుంచే అట్టహాసంగా జరిగాయి.. వినాయకచవితి పండుగ సందర్భంగా సోమవారం పట్టణంలోని 125 కేంద్రాల్లో ప్రతిష్టించిన గణనాధుల విగ్రహాలను మూడవరోజు బుధవారం విగ్రహాలను ఊరేగింపు నిర్వహించి అనంతరం నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా ప్రతి కేంద్రం నుంచి నిర్వాహకులు రకరకాల వాయిద్య బందాలు, కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేసుకున్నారు. ఈసంద్భంగా ఊరేగింపులో కేరళ వాయిద్య బందాల నత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి విగ్రహం వెంట డీజే సౌండ్ సిస్టమ్స్, బళ్ళారి వాయిద్య బందాలతో పట్టణ పరిసర ప్రాంతాలు మార్మోగాయి. అనంతరం రాత్రి పొద్దుపోయాక స్థానిక అయ్యప్పనాయుని చెరువులో నిమజ్జన కార్యక్రమాలును నిర్వహించారు. ఈసందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు వీలుగా స్థానిక అర్బన్ సీఐ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమం జరిగే విగ్రహాలు నిమజ్జనం చేశారు. నిమజ్జనం జరిగే ప్రదేశంలో భారీ క్రేన్లను ఏర్పాటుచేసి వాటి సాయంతో విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమాల్లో పిల్లలను అనుమతించకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఊరేగింపు సందర్భంగా పాల్గొన్న భక్తులకు స్థానిక ఆర్యవైశ్యులు , కార్పెంటర్సు అసోసియేషన్ వారు విడివిడిగా అన్నప్రసాదాల వితరణ కార్యక్రమాలు చేశారు.

# ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం

**వీరపునాయునిపల్లె, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :**

వీరపునాయునిపల్లె మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు బుధవారం నిమజ్జన కార్యక్రమంచేపట్టారు. డప్పు వాయిద్యాలు, బాణసంచాలు పేలుస్తూ సాంప్రదాయబద్దంగా గణేశుని నిమజ్జనాలను మండల ప్రజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వీఎన్‌పల్లె ఎస్సై కుళ్లాయప్ప తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమంలో భాగంగా ఎలాంటి అవాంతరాలు జరగకుండా పాలగిరి క్రాస్, మొగమూరు నది వద్ద అధికారులు ఏర్పాట్లు చేశారు.

– **లడ్డూ వేలం పాటలు :** వీఎన్‌పల్లెలో లడ్డూ వేలంపాటలో అత్యధికంగా రూ.1.15లక్షలు పలికింది. మండల కేంద్రంలోని వీరపునాయునిపల్లెలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద లడ్డూ వేలంపాటలను నిర్వహించారు. వీఎన్‌పల్లెలో నిర్వహించిన వేలంపాటలో అత్యధికంగా రూ.1.15లక్షల పైచిలుకుతో ఎన్.హితేష్‌కుమార్‌రెడ్డి కైవసం చేసుకున్నారు. అలాగే దాదాపు అన్ని గ్రామాల్లో నిర్వహించిన లడ్డూ వేలం పాటలలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అత్యధిక ధరలకు లడ్డూ వేలం పాటలు సాగాయి.

# ఇక సెలవయ్యా.. గణపయ్య

– 16వ వార్డులో రూ.60వేలు పలికిని గణపతి లడ్డు ప్రసాదం



**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో 3 రోజుల పాటు అంగరంగ వైభవంగా వినాయకునికి ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. 16వ వార్డు సుమిత్రానగర్‌లో విగ్రహ కమిటీ సభ్యులు నిమ్మకాయల శివారెడ్డి, జయరాం, చంద్ర, బి.పెంచల్‌రెడ్డి, మహేంద్ర, మల్లికార్జునరెడ్డితో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామి వద్ద ఉంచిన లడ్డు ప్రసాదాన్ని వేలం పాటను నిర్వహించారు. రూ.60వేలకు స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని దూదేకుల కట్టారి హజరత్, హరిబాబులు స్వామి వద్ద ఉంచిన కుంకుమ భరణి రూ.9వేలకు నిమ్మకాయల గురివిరెడ్డి, కలశం శంభును రూ.4వేలకు రామసుబ్బమ్మ, రూ.3వేలకు చెరకు గడలను చంద్రకళ కుటుంబ సభ్యులు దక్కించుకున్నారు. వారికి విగ్రహ కమిటీ సభ్యులు శాలువాలుకప్పి ప్రత్యేక బ్యాండుమేళాలతో సన్మానించారు.

**సుమో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు**

పట్టణంలోని నెల్లూరు రోడ్డులో సుమో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ ఆధ్వర్యంలో 3 రోజుల పాటు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం వినాయకున్ని పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. భక్తులకు విగ్రహ కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరెడ్డి, సురేష్, సుబ్బరాయుడు యాదవ్, రాముతో పాటు పలువురు కమిటీ సభ్యులు ప్రత్యేక తతీర్థ ప్రసాదాలు అందించారు.

**నెల్లూరు బైపాస్‌లో ముగిసిన వినాయకుని ఉత్సవాలు**

పట్టణంలోని నెల్లూరు రోడ్డు బైపాస్ వద్ద వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు పసుపులేటి రమణయ్య, కాల్వపల్లె సర్పంచ్ శ్రీనివాసులు, చేతిబోయిన నాగయ్య, నాగేశ్వరరావు, టి.ప్రసాద్, సంపతి వెంకట సుబ్బయ్య, రమణయ్య, ఉప్పలపాటి వెంకట సుబ్బయ్య, కె.సురేంద్ర, ప్రసాద్‌ల ఆధ్వర్యంలో వినాయకునికి 3 రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం సుమారు వెయ్యి మందికి అన్నప్రసాదం నిర్వహించి నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో జగనన్న కంటి వెలుగు

**చిన్నమండెం, సెప్టెంబర్ 20ప్రభాతవార్త:**



స్థానిక ఆదర్శ పాఠశాలలో బుధవారం జగనన్న కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని కంటి లోపాలను సరైన సమయంలో వైద్యుల సలహా మేరకు కంటి లోపాలకు చికిత్స అవసరమని ప్రిన్సిపల్ వి. రమేష్ తెలిపారు. ఏర్పాటు చేసిన జగనన్న కంటి వెలుగులో సురేష్ 498 పాఠశాల విద్యార్థులకు నేత్ర పరీక్షలుచేశారు. దాదాపు 28 మంది విద్యార్థులకు చూపులో లోపాలున్నాయని గుర్తించి వారికి కండ్లజోళ్లకు సూచించారు. 470 విద్యార్థులకు సరైన కంటిచూపు ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వి. బేబీ, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, భావని , నవీన్‌కుమార్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అమ్మవారిశాల అభివృద్ధి పలువురి కృషి సంతోషకరం..

– ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవీ సుబ్బారావు

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**



పట్టణంలోని పలువురు ఆర్యవైశ్యుల దాతల సహాయ సహకారాలతో గత 4 సంవత్సరాల కాలంలో అమ్మవారిశాల, స్మశాన వాటిక, షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరీ కొలిశెట్టి నాగరాజా, ట్రెజరర్ చంద్రశేఖర్, వైస్‌ప్రెసిడెంట్లు మునగా చలమయ్య, దర్శి వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీలు సగలా సురేష్‌బాబు, వైభవ్‌ప్రసాద్‌లు అన్నారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, వైవీయూ కౌన్సిల్ మెంబర్‌గా సహకరించినందుకు మున్సిపల్ ఛైర్మన్ వవాకమల్ల రాజగోపాల్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్ సాయికృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్‌లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు మాట్లాడుతూ అమ్మవారిశాల అభివృద్ధికి ఆర్యవైశ్యులందరూ సహకరించడం వల్లనే తాము అభివృద్ధి చేయగలిగామన్నారు. వైసీపీలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా.సుధా, మున్సిపల్ ఛైర్మన్, అడా ఛైర్మన్లు ఆర్యవైశ్యులను గుర్తించి వారికి అన్ని విధాలా అండగా ఉంటూ నామినేటెడ్ పదవుల్లో కూడా ఆర్యవైశ్యులకు అవకాశం కల్పించినందుకు పలువురికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాబోయే రాజుల్లో కూడా ఆర్యవైశ్యులు వైసీపీకి సహకారాలు అందించడం జరుగుతుందన్నారు.

# బొజ్జ గణపయ్యా.. ఇక సెలవయ్యా..!!

– మేళతాళాల నడుమ వినాయకుడి నిమజ్జనం

**పులివెందుల, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :**



బొజ్జ గణపయ్యా.. ఇక సెలవయ్యా.. అంటూ భక్తులు వీడ్కోలు పలికారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా వినాయకుడి ప్రతిమను నెలకొల్పి మూడు రోజుల పాటు పూజలు చేశారు. బుధవారం ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వినాయకుడి ప్రతిమలను మేళతాళాల నడుమ, బాణసంచా పేలుళ్ల నడుమ ఊరేగింపు నిర్వహించారు. సమీపంలోని ఇనగలూరు వద్ద నిమజ్జనం చేశారు.

– **కొండాపురంలో :** కొండాపురం మండల వ్యాప్తంగా వినాయక నిమజ్జనం కన్నుల పండుగలా జరిగింది. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమను బుధవారం నిమజ్జనం చేశారు. గత మూడు రోజులుగా వినాయకుడి చేతిలో ఉన్న లడ్డూకు కమిటిదారులు వేలంపాటలు నిర్వహించారు.

# వాసవీ అపార్ట్‌మెంట్‌లో ముగిసిన గణపతి ఉత్సవాలు



**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**

పట్టణంలోని వాసవీ అపార్టుమెంట్‌లో వినాయక చవితి వేడుకలను మూడు రోజుల పాటు అపార్ట్‌మెంట్‌లోని పలువురి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. బుధవారం వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పత్తి నాగేంద్రప్రసాద్, ఎం.సుధాకర్‌రావు, చాటకొండు వెంకట సుబ్బయ్య, పత్తి హేమలత, సుజాత, పత్తి రమాదేవి, సముద్రాల రమాదేవి, డా.పవిత్ర, మహిళా మండలి అధ్యక్షురాలు ధనమ్మ, చాటుకొండు లక్ష్మీ, పత్తి పద్మావతి, బెస్తవేముల నాగశిరీష, నీలిమతో పాటు పలువురు మహిళలు వినాయకుని నిమజ్జన కార్యక్రమాన్ని కోలాటం నిర్వహిస్తూ వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకునికి 3 రోజుల పాటు కమిషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి, ఏఈ జగదీష్, సునీల్‌కుమార్, పవన్, సుధాకర్‌తో పాటు పలువురు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి బుధవారం బ్యాండ్‌మేళా, బాణాసంచాల మధ్య నిమజ్జన కార్యక్రమం చేపట్టారు.